

కూకట్‌పల్లి కోర్టు ఎదుట నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

న్యాయమూర్తిపై దాడికి నిరసన

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 14(ఆంధ్రజ్యోతి): రంగారెడ్డి జిల్లా కోర్టుహాల్లో న్యాయమూర్తిపై గురువారం జరిగిన దాడిని కూకట్‌పల్లి బార్ అసోసియేషన్ తీవ్రంగా ఖండించింది. శుక్రవారం విధులను బహిష్కరించి కోర్టు ముందు నిరసనకు దిగారు. ఇలాంటివి పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాండ్ర రమేష్‌కుమార్ గౌడ్, ఉపాధ్యక్షులు నటరాజ్, యాదయ్య, ఖలీల్ పాషా, సదాలక్ష్మి, ప్రవీణ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జాకీర్ హుస్సేన్, అఖిలేష్, కేసాని సురేష్‌బాబు, శేఖర్ బాబు, హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



సభ్యత్వం తీసుకుంటున్న కూకట్‌పల్లి నియోజకవర్గ నాయకులు

మున్నూరు కాపు సభ్యత్వ నమోదు

బాలానగర్, ఫిబ్రవరి 14(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన కొందరు నేతలు మున్నూరు కాపు మహాసభ సభ్యత్వం తీసుకున్నారు. కాచిగూడలోని మహాసభ కార్యాలయంలో రాష్ట్ర మున్నూరు కాపు మహాసభ అధ్యక్షుడు పిల్లి శ్రీనివాస్ చేతుల మీదుగా సభ్యత్వ నమోదు పత్రాలను అందుకున్నారు. సభ్యత్వం తీసుకున్నా వారిలో ఉప్పు రామకృష్ణ, సప్పిడి భాస్కర్, సప్పిడి వెంకటేష్, గోపాలదాస్, ఆనంద్ ఉన్నారు. కార్యక్రమంలో పుస్టె మట్టెలు కన్వీనర్ దండు నరేందర్, ఈసీ మెంబర్లు కటికం మహేశ్‌కుమార్, యగ్గే శ్రీనివాస్ పటేల్, రామిని సందీప్ పటేల్ పాల్గొన్నారు.



కేబుల్ పనులను పరిశీలిస్తున్న సీఈ పాండియా నాయక్

విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగొద్దు

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 14(ఆంధ్రజ్యోతి): వేసవిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా పకడ్బందీగా పనులు చేపట్టాలని టీజీఎస్‌పీడీసీఎల్ రంగారెడ్డి జోన్ చీఫ్ ఇంజనీర్ పాండియా నాయక్ అన్నారు. ఈ మేరకు కొండాపూర్ డివిజన్ వసంతనగర్ సెక్షన్ పరిధిలో సమ్మర్ యాక్షన్ కోసం జరుగుతున్న పనులను శుక్రవారం ఏఈ వాణితో కలిసి ఆయన క్షేత్రస్థాయిలో పర్యటించారు. వసంతనగర్, గోకుల్ ప్లాట్స్, జేఎన్‌టీయూ సబ్ స్టేషన్ సందర్శించి అక్కడ జరుగుతున్న పనుల్లో నాణ్యతతో పాటు వేగం పెంచాలన్నారు. లోడ్ ఎక్కువగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లను గుర్తించి బైఫరికేషన్‌కు చర్యలు చేపట్టాలన్నారు. కేబుల్ వంటి పనులు కూడా మార్చి ఆరంభం నాటికి పూర్తి చేయాలన్నారు.



మోతీనగర్ అనాథ ఆశ్రమంలో నిత్యావసరాలు అందజేస్తున్న జనసేన నాయకుడు దుట్టా రవీంద్రనాథ్, ప్రేమ్‌కుమార్

అనాథాశ్రమంలో నిత్యావసరాల పంపిణీ

కూకట్‌పల్లి, ఫిబ్రవరి 14(ఆంధ్రజ్యోతి): మానవసేవయే మాధవసేవ అని కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన కంటెస్టెడ్ ఎమ్మెల్యే మమ్మారెడ్డి ప్రేమ్‌కుమార్ అన్నారు. మూసాపేట డివిజన్ పరిధిలోని మోతీనగర్‌లో శుక్రవారం జనసేన పార్టీ నాయకుడు దుట్టా రవీంద్రనాథ్ ఠాగూర్ ఆధ్వర్యంలో అనాథ ఆశ్రమంలో నిత్యావసర వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పేదలకు సేవ చేయడంలో ఎంతో ఆనందం ఉంటుందని, ట్రస్ట్ ద్వారా ఎంతో మందికి సాయం చేస్తున్న సభ్యులను ఆయన అభినందించారు. సంపాదించిన దాంట్లో కొంత నిరుపేదలకు సాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు నాంగేంద్రబాబు, శంకర్, మహేశ్, ప్రసాద్, శ్రీనివాస్, శ్రీలత, శేషకుమారి, వాసవి, శిరీష పాల్గొన్నారు.



అధికారులతో కలిసి పార్కును పరిశీలిస్తున్న కార్పొరేటర్ రోజాదేవి

అభివృద్ధి పనులు పరిశీలించిన కార్పొరేటర్

హైదర్‌నగర్, ఫిబ్రవరి14(ఆంధ్రజ్యోతి): వివేకానందనగర్ డివిజన్ పటేల్‌కుంట పార్కులో జరిగే అభివృద్ధి పనులు, వెంకటేశ్వరనగర్ పీజేఆర్ ఫంక్షన్‌హాల్ దగ్గర సివరేజ్ పనులను హెచ్‌ఎండీఏ హెచ్‌ఎండబ్ల్యుఎస్ అధికారులతో కలిసి కార్పొరేటర్ మాధవరం రోజాదేవి పరిశీలించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ, పటేల్‌కుంట పార్కు లో సెప్టిక్ ట్యాంక్ కాంటీన్‌షెడ్ వాకింగ్ ట్రాక్ పనులను పూర్తిచేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎండీఏ డీఈ రామారావు, హెచ్‌ఎండబ్ల్యుఎస్ మేనేజర్ ప్రియాంక, స్థానికులు పడిగేశ్వరరావు, చెన్నారరావు, పర్వాతాల సతీష్‌కుమార్, మూకయ్య పాల్గొన్నారు.



కేపీహెచ్‌బీ టెంపుల్ బస్టాప్‌లో ఆగిపోయిన ఆర్టీసీ బస్సును నెడుతున్న ప్రయాణికులు

ఆయన ఆలోచన అదిరింది..

- నాడు చెత్తకుప్పల దుర్వాసనతో ఉండే ఆ స్థలం నేడు పూల మొక్కలతో దర్శనం
- శానిటేషన్ డీఈ ఆలోచనతో శాశ్వత పరిష్కారం



శానిటేషన్ అడిషనల్ కమిషనర్ రఘుప్రసాద్‌కు వివరాలు వెల్లడిస్తున్న కూకట్‌పల్లి శానిటేషన్ డీఈ శ్రీనివాస్‌రావు



రంగురంగుల పూల మొక్కలతో కళకళలాడుతున్న నర్సరీలోని మొక్కలు

కూకట్‌పల్లి, ఫిబ్రవరి 14 (ఆంధ్రజ్యోతి): ఒకప్పుడు ఆ ప్రాంతంలో ఎక్కడా చూసినా చెత్త కుప్పలు దర్శనమిస్తూ.. ముక్కుపుటాలు అదిరేలా దుర్వాసన వచ్చేది. కానీ ఆ ప్రాంతం ఇప్పుడు పూల మొక్కలుతో దర్శనమిస్తూ సువాసన వెదజల్లుతుంది. అది ఎక్కడో కాదు.. కూకట్‌పల్లి సర్కిల్ ఫిరోజ్‌గూడా రైల్ అండర్ బిడ్జి సమీపంలో.. ప్రతీరోజు అక్కడ వేస్తున్న చెత్తను మున్సిపల్ అధికారులు శుభ్రం చేస్తున్నా సమస్య మాత్రం రోజురోజుకు ఎక్కువవుతూనే ఉంది. ఎవరూలేనప్పుడు, రాత్రి సమయాల్లో స్థానికులు కొందరు అక్కడ చెత్త వేస్తుండటంతో రోడ్డునపోయే వారు ముక్కు మూసుకుని వెళ్లాల్సిన దుస్థితి నెలకొనేది. వద్దని ఎంత వారించినా ఎవరూ వినకపోవడంతో మున్సిపల్ అధికారులు తలలు పట్టుకునే పరిస్థితి నెలకొంది.

డీఈ చక్కటి ఆలోచనతో శాశ్వత పరిష్కారం

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అక్కడకు వెళ్లిన కూకట్‌పల్లి శానిటేషన్ డీఈ ఈ పరిస్థితిని గమనించారు. శానిటేశన్ సిబ్బందితో ఆ చెత్తను పూర్తిగా తొలగించి పరిశుభ్రంగా మార్చేశారు. ఇక్కడ నర్సరీ పెట్టుకోవాలనుకునే వారికి సమాచారం ఇవ్వాలని శానిటేషన్ డీఈ శ్రీనివాస్‌రావు తమ సిబ్బందికి సూచించారు. దాంతో సిబ్బంది నర్సరీలకు సూచించడంతో ఈ ప్రతిపాదనకు పలువురు ముందుకు వచ్చి వెంటనే అక్కడ నర్సరీ ఏ ర్పాటు చేశారు. చెత్త చెదారంతో కనిపించే ఆ ప్రాంతం ఒక్కసారిగా మారిపోయింది. అక్కడ ఎక్కడా చూసిన పచ్చదనం పరిడవిల్లుతుంది. ఇప్పుడాప్రాంతం రంగురంగుల పూల మొక్కలతో కళకళలాడుతుంది.

అడిషనల్ కమిషనర్ ప్రశంసలు

చెత్త సమస్య పూర్తిగా పరిష్కారం కావడంతో పాటు అక్కడ పూల మొక్కలతో కళకళలాడుతుండటంతో ఇటీవలే శానిటేషన్ అడిషన్ కమిషనర్ రఘుప్రసాద్ ఆ ప్రాంతాన్ని సందర్శించారు. చెత్త చెదారంతో ఉన్న ఆ ప్రాంతాన్ని పచ్చదనంతో తీర్చిదిద్దిన కూకట్‌పల్లి శానిటేషన్ డీఈ శ్రీనివాస్‌రావును ఆయన అభినందించారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 14(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో కిలో కూరగాయల ధరలు ఇలా ఉన్నాయి. టమోట రూ.11, వంకాయ రూ.18, బెండకాయ రూ.35, పచ్చి మిర్చి రూ.30, బజ్జి మిర్చి రూ.20, కాకరకాయ రూ.32, బీరకాయ రూ.28, క్యాబేజీ రూ.10, బీన్స్ రూ.35, క్యారెట్ రూ.15, గోబి పువ్వు రూ.20, దొండకాయ రూ.28, చిక్కుడు కాయ రూ.28, గోరు చిక్కుడు రూ.28, బీట్‌రూట్ రూ.15, క్యాప్సికం రూ.35, ఆలుగడ్డ రూ.21, కీర రూ.18, దోసకాయ రూ.23, సొరకాయ రూ.10, పొట్లకాయ రూ.15, కంద రూ.60, ఉల్లిపొరక రూ.35, ఉల్లిగడ్డ రూ.32, మామిడి కాయ రూ.15-20, అరటికాయ రూ.8-9, చామగడ్డ రూ.43, ముల్లంగి రూ.4-5, చిలగడ దుంప రూ.23, గుమ్మడికాయ రూ.15, నిమ్మకాయలు రూ.20-30, మునగ కాయలు రూ.08-10, పచ్చిబఠాణి రూ.28, బొప్పాయి రూ.40, పుట్టగొడుగులు రూ.40, ఎండు మిర్చి రూ.200, అల్లం రూ.80, వెల్లుల్లి రూ.200, చింతపండు రూ.140, పండు మిర్చి రూ.80, ఉసిరి రూ.65, కరివేపాకు రూ.80, పర్వల్ రూ.60, పల్లికాయ రూ.85, లోబా రూ.18, ఆ కాకరకాయ రూ.60. పైన పేర్కొన్న ధరలు శనివారం ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

వాహనాల తనిఖీల్లో గంజాయి స్వాధీనం

రాయదుర్గం, ఫిబ్రవరి 14(ఆంధ్రజ్యోతి): శుక్రవారం తెల్లవారుజామున నానక్‌రాంగూడ ఔటర్ సర్కిల్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఒకేబైక్‌పై నలుగురు వ్యక్తులు అనుమానాస్పదంగా వెళ్తుండటంతో రాయదుర్గం పోలీసులు వారిని ఆపి తనిఖీ చేయగా వారి వద్ద నుంచి నాలుగు కేజీల గంజాయి లభించింది. దీంతో రాయదుర్గంలో నివాసం ఉండే గణేష్‌సింగ్, మహేష్, రవికుమార్, దేవరాజ్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా వారు కొంతకాలంగా బీదర్ నుంచి గంజాయి తీసుకువచ్చి 10 గ్రాముల ప్యాకెట్లు చేసి ఇక్కడ లేబర్ క్యాంపు ల్లో విక్రయిస్తున్నట్లు విచారణలో వెల్లడయిందని పోలీసులు తెలిపారు. వారు ప్రయాణిస్తున్న బైక్, రూ.8వేల నగదు, మూడు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకుని వారిని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.



వసంతనగర్‌లో అక్రమ నిర్మాణాన్ని సీజ్ చేస్తున్న టీపీఎస్ రమేష్ తదితరులు

అక్రమ నిర్మాణాలు మళ్లీ సీజ్!

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 14 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ డివిజన్ పరిధిలోని వసంతనగర్, భగత్‌సింగ్ నగర్ ఫేజ్-2లలో శుక్రవారం జీహెచ్ఎంసీ మూసాపేట్ సర్కిల్ టౌన్‌ప్లానింగ్ సెక్షన్ అధికారి రమేష్ పర్యవేక్షణలో మళ్లీ సీజ్ చేశారు. గతంలో రెండు నోటీసులు, సీజ్ చేసినా పనులు చేయడంతో నలుగురు నిర్మాణదారులపై కేపీహెచ్‌బీ పీఎస్‌లో డిప్యూటీ కమిషనర్ భారతి వంశీకృష్ణ ఆదేశాల మేరకు కేసులు నమోదయ్యాయి. తాజాగా మళ్లీ వాటిల్లో పనులు చేస్తుండటంపై వసంతనగర్ సొసైటీ సభ్యుల నుంచి అధికారులకు వరుసగా ఫిర్యాదులు రావడంతో అధికారులు సీరియస్‌గా తీసుకొని జడ్సీ, డీసీ ఆదేశాలతో మరోసారి ఐదు భవనాలను సీజ్ చేశారు.

ఆక్రమణలను తొలగించేదెప్పుడు?

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 14 (ఆంధ్రజ్యోతి): లే అవుట్ ప్రకారం కాకుండా ఇష్టారాజ్యంగా రెయిన్‌ట్రీ పార్కులో నిర్మాణాలు చేపట్టినా వాటిని తొలగించడంలో అధికారులు ఎందుకు తాత్సారం చేస్తున్నారని ప్రజా ఆలోచన వ్యవస్థాపక అధ్యక్షుడు ఉప్పల గోపాలరావు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. పార్కులు, రోడ్ల కోసం కేటాయించిన స్థలాల్లో వ్యాపార సముదాయాలు నిర్మించి అద్దెలు వసూళ్లు చేసుకుంటున్నారని మూసాపేట్ సర్కిల్, హైడ్రా అధికారులకు ఫిర్యాదు చేసినా ఎందుకు తొలగించడం లేదో అర్థం కావడం లేదన్నారు. అక్రమ నిర్మాణాల నుంచి వస్తున్న అద్దెలు ఎవరు తీసుకుంటున్నారు? అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారో? హైడ్రా కమిషనర్ అయినా దృష్టిసారించి అక్రమ నిర్మాణాలను తొలగించి ఆ ప్రాంతాన్ని ప్రజలు ఉపయోగించుకునేలా తీసుకురావాలని కోరారు.

శభాష్.. పోలీస్

- గచ్చిబౌలి కాల్పుల ఘటనలో సాహసం చేసిన పోలీసు సిబ్బందిని అభినందించిన సీపీ

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 14 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి కాల్పుల ఘటనలో సాహసం చేసిన పోలీసు సిబ్బందిని సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి ప్రత్యేకంగా అభినందించారు. శుక్రవారం గచ్చిబౌలిలోని పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో పోలీసు సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఫిబ్రవరి 1న కరుడుగట్టిన నేరస్థుడు బత్తుల ప్రభాకర్‌ను పట్టుకునేందుకు చేపట్టిన ఆపరేషన్‌లో పోలీసు బృందంపై గచ్చిబౌలిలోని ఒక పబ్‌లో కాల్పులు జరిపాడు. ఎంతో ధైర్యం చేసి ప్రాణాలను లెక్కచేయకుండా సంఘటనా స్థలంలోనే నేరస్థున్ని పట్టుకున్నారు. ఈ సంఘటనలో హెడ్ కానిస్టేబుల్ వెంకట్ రెడ్డి ఎడమ పాదానికి గాయం కావడంతో వెంటనే గచ్చిబౌలిలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అనంతరం కోలుకున్న హెడ్ కానిస్టేబుల్ సీపీని కలిశారు. ఘటన సమయంలో మాదాపూర్ సీసీఎస్‌లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్‌తో పాటు కె.ప్రదీప్ రెడ్డి, పి.వీరాస్వామిలు సాహసోపేతంగా వ్యవహరించినట్లు గుర్తించి, వారిని అభినందించి రివార్డులను అందజేశారు. అదేవిధంగా క్రైమ్స్ డీసీపీ కె.నరసింహ, సీసీఎస్ ఏసీపీ శశాంక్ రెడ్డి, సీసీఎస్ మాదాపూర్ ఇన్‌స్పెక్టర్ సంజీవ్‌కుమార్‌ల పనితీరును సీపీ ప్రశంసించారు. సైబరాబాద్ పోలీసులు శాంతిభద్రతల పరిరక్షణకు, పౌరుల రక్షణకు కట్టుబడి ఉన్నారని గుర్తు చేశారు.



హెడ్ కానిస్టేబుల్ వెంకట్ రెడ్డిని అభినందిస్తున్న సైబరాబాద్ సీపీ అవినాశ్ మహంతి

కూకట్‌పల్లి ఎస్‌హెచ్‌కు సత్కారం



కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వోగా బాధ్యతలు చేపట్టిన రాజేష్‌ను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ యూత్ మాజీ అధక్షుడు కలికోట శంకర్ ఆధ్వర్యంలో కలిసి శాలువాతో సత్కరించి, మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కృష్ణ రాజ్‌పుత్, శ్రవణ్, ప్రకాష్ ముందిరాజ్, స్వరూప గౌడ్, బండి సుధా, ఎండీ అక్బర్, శ్రీకాంత్ ముదిరాజ్, పండు ముదిరాజ్, ఎండీ జాంగీర్, సుల్తాన్, అంజి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

– కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 14(ఆంధ్రజ్యోతి)



జేఎన్‌టీయూలో విద్యార్థులతో 'క్లీనింగ్ క్యాంపస్ డ్రైవ్'లో పాల్గొన్న ఇన్‌చార్జ్ వీసీ బాలకిష్టారెడ్డి

క్లీన్ క్యాంపస్.. బ్రైట్ స్టూడెంట్స్

- జేఎన్‌టీయూలో 4వ విడత క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఇన్‌చార్జ్ వీసీ
- కష్టం విలువ తెలుసుకోవాలని విద్యార్థులకు బాలకిష్టారెడ్డి పిలుపు

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 14(ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూలో బ్రైట్ స్టూడెంట్స్.. క్లీన్ క్యాంపస్ కోసం విద్యార్థులు నడుం బిగించారు. విశ్వవిద్యాలయంలో ఆరోగ్యకర వాతావరణాన్ని కల్పించేందుకని శుక్రవారం పరిశుభ్రతా కార్యక్రమాన్ని చేపట్టారు. ఇంజనీరింగ్ కాలేజీలోని సివిల్, కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, మెకానికల్, మెటలర్జికల్, కెమికల్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, బయోటెక్నాలజీ తదితర విభాగాలతో పాటు సైన్స్‌బ్లాక్, స్పోర్ట్స్ కాంప్లెక్స్, క్లాస్‌రూమ్ కాంప్లెక్స్‌లలో ఆయా విభాగాధిపతుల పర్యవేక్షణలో విద్యార్థులు వారి ప్రాంగణాలను శుభ్రపరచుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఇన్‌చార్జి వైస్‌చాన్స్‌లర్ బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ.. విశ్వవిద్యాలయాన్ని పరిశుభ్రంగా ఉంచడం, విద్యార్థులకు కష్టం విలువ తెలియజేయడమే క్లీన్ క్యాంపస్ డ్రైవ్ ప్రధాన లక్ష్యమని అన్నారు. పలువురు ఇంజనీరింగ్ విద్యార్థులు స్పందిస్తూ.. స్వయంగా వైస్‌చాన్స్‌లర్ తమతో పాటు ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని, క్రమశిక్షణతో పాటు బాధ్యతను కూడా గుర్తు చేసిందన్నారు. విద్యార్థులు చూపుతున్న నిబద్ధతపై ఇన్‌చార్జి వీసీ ప్రశంసించారు. డ్రైవ్‌లో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందజేయనున్నట్లు ప్రిన్సిపాల్ నర్సింహారెడ్డి ప్రకటించారు. కార్యక్రమంలో రెక్టార్ విజయకుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు, పలువురు డైరెక్టర్లు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

ఐదుగురు గంజాయి స్మగ్లర్ల అరెస్ట్

రెండు వేర్వేరు చోట్ల ఎక్సైజ్ పోలీసుల దాడులు ● 2.33 కిలోలు స్వాధీనం



శేరిలింగంపల్లి ప్రాంతంలో పట్టుబడ్డ ముగ్గురు గంజాయి స్మగ్లర్లు, స్వాధీనం చేసుకున్న గంజాయి

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 14 (ఆంధ్రజ్యోతి): నగరంలో అక్రమంగా గంజాయి విక్రయిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు ఎక్సైజ్ ఎస్‌టీఎఫ్ పోలీసులు నగరంలోని పలుచోట్ల ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఐదుగురు స్మగ్లర్లను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి 2.33 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఎక్సైజ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శేరిలింగంపల్లి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నల్లగండ్ల ప్రాంతంలో గంజాయి విక్రయిస్తున్నారనే సమాచారం మేరకు ఎక్సైజ్ ఎస్‌టీఎఫ్ టీమ్ ఎస్సై బాలరాజు తన బృందంతో రంగంలోకి దిగారు. ఈ దాడిలో హన్మకొండకు చెందిన రాజేష్, మధ్యప్రదేశ్‌కు చెందిన రామరాజు జైస్వాల్, మనోజ్ కుమార్‌లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 1.230 గ్రాముల గంజాయి, స్కూటీ, నాలుగు సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నారు. విచారణ నిమిత్తం నిందితులను శేరిలింగంపల్లి ఎక్సైజ్ పోలీసులకు అప్పగించారు. ఎస్సై బాలరాజు బృందంలో కౌశిక్, సాయికిరణ్, శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు.

● మరో కేసులో బాచుపల్లి ప్రాంతంలో గంజాయి విక్రయాలు జరుగుతున్నాయనే సమాచారంతో ఎస్‌టీఎఫ్ టీమ్ లీడర్ అంజి రెడ్డి టీమ్ రంగంలోకి దిగి ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారించగా బాచుపల్లికి చెందిన ఎండ్లపల్లి సందీప్, రాజమండ్రికి చెందిన రామిరెడ్డిగా తేలింది. వారి వద్ద నుంచి 1.1 కేజీ గంజాయి, బైక్, రెండు సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నారు. వీరంతా ముఠాలుగా ఏర్పడి తక్కువ మోతాదులో ఇతర ప్రాంతాల నుంచి గంజాయిని తెప్పించి, చిన్న చిన్న ప్యాకెట్లుగా మార్చి అవసరమైన వారికి విక్రయిస్తున్నట్లు తేలింది. నిందితులను కత్బుల్లాపూర్ ఎక్సైజ్ పోలీసులకు అప్పగించారు.

ఫుట్‌పాత్‌లు ఆక్రమిస్తే చర్యలు: మోహన్‌రెడ్డి

చందానగర్, ఫిబ్రవరి14 (ఆంధ్రజ్యోతి): ఫుట్‌పాత్‌ల ఆక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని చందానగర్ సర్కిల్ ఉపకమిషనర్ మోహన్‌రెడ్డి అన్నారు. జాతీయ రహదారి మియాపూర్ నుంచి బీహెచ్‌ఈఎల్ చౌరస్తా వరకు రోడ్డుకు ఇరువైపుల ఉన్న ఫుట్‌పాత్‌ల ఆక్రమణాలను మూడు రోజుల నుంచి తొలగిస్తున్నామని, శుక్రవారం మదీనాగూడలో తొలగించామని తెలిపారు. ఫుట్‌పాత్ ఆక్రమణదారులు స్వయంగా ఏర్పాటు చేసుకున్న వాటిని తొలగించుకోవాలని లేకుంటే తామే తొలగిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏసీపీ నాగిరెడ్డి, టీపీఎస్‌లు వివిధ విభాగాల అధికారులు ఉన్నారు.



కరెంట్ స్తంభంపై కూలిన చెట్టు

- భయాందోళనకు గురైన ప్రగతినగర్ వాసులు

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 14 (ఆంధ్రజ్యోతి): మూసాపేట్ ప్రగతినగర్‌లో చెట్టు కూలి విద్యుత్ స్తంభంపై పడటంతో ఆ ప్రాంత ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. వసుంధర హాస్పిటల్ సమీపంలోని కిడ్డీ స్కూల్ లైన్‌లో శుక్రవారం సాయంత్రం ఓ చెట్టు విరిగి పక్కనే ఉన్న కరెంట్ స్తంభంపై పడింది. దీంతో రెండు విద్యుత్ పోల్స్ ఒరిగి రోడ్డుకు అడ్డంగా పడిపోయాయి. అదే సమయంలో సమీపంలోనే ఓ పెళ్లి వేడుక జరుగుతుండంతో జన సంచారం ఎక్కువగా ఉంది. గతంలోనే ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు విద్యుత్ పోల్స్ మార్చి కొత్తవాటిని ఏర్పాటు చేయాలని ఆదేశించినా.. టీజీఎస్‌పీడీసీఎల్ అధికారులు పట్టించుకోలేదని స్థానికులు తెలిపారు. ఇది ఇలా ఉండగా.. విరిగిన చెట్టు గురించి కూడా గతంలోనే ప్రమాదకరంగా ఉంది, దీన్ని తొలగించాలని యూబీడీ అధికారులకు సూచించినా వారు కాలయాపన చేశారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఒరిగిన విద్యుత్ స్తంభాల స్థానంలో కొత్త వాటిని ఏర్పాటు చేస్తామని ఏఈ భీమాలింగప్ప తెలిపారు.



ఒరిగిపోయిన విద్యుత్ స్తంభం

కోడి.. తిందామా వద్దా..!

- బర్డ్‌ఫ్లూ భయంతో ఆలోచిస్తున్న చికెన్ ప్రియులు
- గిరాకీలు లేక వెలవెలబోతున్న దుకాణాలు



చందానగర్, ఫిబ్రవరి14 (ఆంధ్రజ్యోతి): చికెన్ గిరాకీ లేక దుకాణాలు వెలవెల బోతున్నాయి. గత 15 రోజుల నుంచి కస్టమర్లు తగ్గడంతో దుకాణదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల బర్డ్‌ఫ్లూ వ్యాధిపై వస్తున్న వదంతుల నేపథ్యంలో వినియోగదారులు చికెన్ కొనడం తగ్గించారు. దీంతో యజమానులు తీవ్ర నష్టాలలో కూరుకుపోయే ప్రమాదం ఉంది. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో రోజువారీగా వందల కిలోల చికెన్ అమ్ముడుపోయేది. ప్రస్తుతం పదుల సంఖ్యలో కూడా వినియోగం లేకపోవడంతో దుకాణదారులు ఇబ్బందులు పడుతున్నారు. అసలు బర్డ్‌ఫ్లూ కోళ్లకు తాకిందా లేదా అనే విషయం నిర్ధారణ లేదు. కానీ వివిధ మాధ్యమాలలో వస్తున్న వదంతులతో చికెన్ వాడకం తగ్గింది. ప్రతి రోజు దుకాణాలు తెరిచి ఉంచడమే కానీ గిరాకీ సరిగా ఉండడం లేదు. ఇలా అయితే దుకాణాలు నడుపడం కష్టమేనని పలువురు అంటున్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మాదాపూర్, కొండాపూర్, గచ్చిబౌలి, చందానగర్, శేరిలింగంపల్లి, మియాపూర్ హఫీజ్‌పేట్ డివిజన్లలో పదిరోజుల నుంచి చికెన్ వాడకం తగ్గింది. వేలల్లో ప్రతి నెల దుకాణాల అద్దె కడుతున్నామని గిరాకీ లేకపోవడంతో అద్దె ఎలా చెల్లించాలని పులువురు అంటున్నారు. ఇలా అయితే తమ పొట్ట గడవడం కూడా కష్టంగానే మారుతుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


పాపిరెడ్డికాలనీలో గిరాకీ లేక వెలవెల పోయిన చికెన్ దుకాణం

ఐదుగురు గంజాయి స్మగ్లర్ల అరెస్ట్

- రెండు వేర్వేరు చోట్ల ఎక్సైజ్ పోలీసుల దాడులు
- 2.33 కిలోలు స్వాధీనం

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 14 (ఆంధ్రజ్యోతి): నగరంలో అక్రమంగా గంజాయి విక్రయిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు ఎక్సైజ్ ఎస్‌టీఎఫ్ పోలీసులు నగరంలోని పలుచోట్ల ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఐదుగురు స్మగ్లర్లను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి 2.33 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఎక్సైజ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శేరిలింగంపల్లి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నల్లగండ్ల ప్రాంతంలో గంజాయి విక్రయిస్తున్నారనే సమాచారం మేరకు ఎక్సైజ్ ఎస్‌టీఎఫ్ టీమ్ ఎస్సై బాలరాజు తన బృందంతో రంగంలోకి దిగారు. ఈ దాడిలో హన్మకొండకు చెందిన రాజేష్, మధ్యప్రదేశ్‌కు చెందిన రామరాజు జైస్వాల్, మనోజ్ కుమార్‌లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 1.230 గ్రాముల గంజాయి, స్కూటీ, నాలుగు సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నారు. విచారణ నిమిత్తం నిందితులను శేరిలింగంపల్లి ఎక్సైజ్ పోలీసులకు అప్పగించారు. ఎస్సై బాలరాజు బృందంలో కౌశిక్, సాయికిరణ్, శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు.

- మరో కేసులో బాచుపల్లి ప్రాంతంలో గంజాయి విక్రయాలు జరుగుతున్నాయనే సమాచారంతో ఎస్‌టీఎఫ్ టీమ్ లీడర్ అంజిరెడ్డి టీమ్ రంగంలోకి దిగి ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారించగా బాచుపల్లికి చెందిన ఎండ్లపల్లి సందీప్, రాజమండ్రికి చెందిన రామిరెడ్డిగా తేలింది. వారి వద్ద నుంచి 1.1 కేజీ గంజాయి, బైక్, రెండు సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నారు. వీరంతా ముఠాలుగా ఏర్పడి తక్కువ మోతాదులో ఇతర ప్రాంతాల నుంచి గంజాయిని తెప్పించి, చిన్న చిన్న ప్యాకెట్లుగా మార్చి అవసరమైన వారికి విక్రయిస్తున్నట్లు తేలింది. నిందితులను కత్బుల్లాపూర్ ఎక్సైజ్ పోలీసులకు అప్పగించారు.



శేరిలింగంపల్లిలో పట్టుబడ్డ ముగ్గురు గంజాయి ముఠా, స్వాధీనం చేసుకున్న గంజాయి

వాహనాల తనిఖీల్లో గంజాయి స్వాధీనం

రాయదుర్గం, ఫిబ్రవరి 14(ఆంధ్రజ్యోతి): శుక్రవారం తెల్లవారుజామున నానక్‌రాంగూడ ఔటర్ సర్కిల్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఒకేబైక్‌పై నలుగురు వ్యక్తులు అనుమానాస్పదంగా వెళ్తుండటంతో రాయదుర్గం పోలీసులు వారిని ఆపి తనిఖీ చేయగా వారి వద్ద నుంచి నాలుగు కేజీల గంజాయి లభించింది. దీంతో రాయదుర్గంలో నివాసం ఉండే గణేష్‌సింగ్, మహేష్, రవికుమార్, దేవరాజ్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా వారు కొంతకాలంగా బీదర్ నుంచి గంజాయి తీసుకువచ్చి 10 గ్రాముల ప్యాకెట్లు చేసి ఇక్కడ లేబర్ క్యాంపు ల్లో విక్రయిస్తున్నట్లు విచారణలో వెల్లడయిందని పోలీసులు తెలిపారు. వారు ప్రయాణిస్తున్న బైక్, రూ.8వేల నగదు, మూడు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకుని వారిని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

సాయిబాబాకు పూజలు

చందానగర్, ఫిబ్రవరి14 (ఆంధ్రజ్యోతి): చందానగర్ డివిజన్ అన్నపూర్ణ ఎన్‌క్లేవ్ షిరిడీ సాయిబాబా ఆలయ 13 వ వార్షికోత్సవం మూడు రోజుల నుంచి వైభవోపేతంగా కొనసాగి శుక్రవారంతో ముగిసింది. ముగింపురోజున భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి విశేష పూజలు చేశారు. కార్యక్రమంలో భాగంగా కాకడ హారతి, అష్టోత్తర శత కలశాభిషేకం, అలంకరణ, అర్చన, నిత్య హోమం, పూర్ణాహుతి, పండిత సత్కారం, అన్నప్రసాద వితరణ, సాయంత్రం ధూప్ హారతి, రథోత్సవం, నీరాజన మంత్రపుష్పములు తేజహారతి అనంతరం పుర వీధుల్లో సాయి రథోత్సవం కన్నుల పండువగా సాగింది. సాయినామస్మరణతో పురవీధులు మార్మోగాయి. కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ చైర్మన్. రమణమూర్తి, సభ్యులు, ప్రధాన అర్చకులు మురళీధర్ శర్మ, భక్తులు పాల్గొన్నారు.

'చలో విద్యుత్ సౌధం' విజయవంతం చేయాలి

గచ్చిబౌలి, ఫిబ్రవరి14(ఆంధ్రజ్యోతి): తెలంగాణ విద్యుత్ సంస్థలో ఆర్టిజెన్స్ ఉద్యోగులను కన్వర్షన్ చేయాలని ఉద్యోగులు రాష్ట్ర జేఏసీ కమిటీ ఆధ్వర్యంలో చలో విద్యుత్ సౌధం కార్యక్రమానికి పిలుపు నిచ్చారు. అందులో భాగంగా ఈనెల 20న రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టిజెన్స్ ఉద్యోగులు తరలి రావాలని సంఘం నాయకులు కోరారు. ఆర్టిజెన్స్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, విద్యార్హతలు బట్టి అర్హతకు తగినవిధంగా ప్రమోషన్స్ ఇవ్వాలని కోరుతూ ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు గచ్చిబౌలి డివిజన్ నాయకులు పిలుపు నిచ్చారు.


చెరువును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

కైదమ్మకుంట చెరువును తీర్చిదిద్దుతాం : ఎమ్మెల్యే

మియాపూర్,ఫిబ్రవరి14(ఆంధ్రజ్యోతి): హఫీజ్‌పేటలోని కైదమ్మకుంట చెరువు సుందరీకరణలో భాగంగా నెక్సాస్ సెలక్ట్‌మాల్స్ సామాజిక బాధ్యతలో భాగంగా చేస్తున్న పనులను శుక్రవారం పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కైదమ్మకుంట చెరువుకు దశ.. దిశ మారిందని ఎన్నో ఏళ్లనాటి సమస్య నేటితో తీరనుందని, శాశ్వత పరిష్కారం దిశగా చెరువును అభివృద్ధి చేపట్టడం జరిగిందన్నారు. చెరువు పరిసర కాలనీ వాసులు సేదతీరేలా అహ్లాదకరమైన వాతావరణం అందిస్తామన్నారు. నాణ్యత ప్రమాణాలతో పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.



ఆక్రమణలను తొలగిస్తున్న జీహెచ్ఎంసీ సిబ్బంది

ఫుట్‌పాత్‌లు ఆక్రమిస్తే చర్యలు: మోహన్‌రెడ్డి

చందానగర్, ఫిబ్రవరి14 (ఆంధ్రజ్యోతి): ఫుట్‌పాత్‌ల ఆక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని చందానగర్ సర్కిల్ ఉపకమిషనర్ మోహన్‌రెడ్డి అన్నారు. జాతీయ రహదారి మియాపూర్ నుంచి బీహెచ్ఈఎల్ చౌరస్తా వరకు రోడ్డుకు ఇరువైపుల ఉన్న ఫుట్‌పాత్‌ల ఆక్రమణాలను మూడు రోజుల నుంచి తొలగిస్తున్నామని, శుక్రవారం మదీనాగూడలో తొలగించామని తెలిపారు. ఫుట్‌పాత్ ఆక్రమణదారులు స్వయంగా ఏర్పాటు చేసుకున్న వాటిని తొలగించుకోవాలని లేకుంటే తామే తొలగిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏసీపీ నాగిరెడ్డి, టీపీఎస్‌లు వివిధ విభాగాల అధికారులు ఉన్నారు.


అధికారులతో కలిసి పార్కును పరిశీలిస్తున్న కార్పొరేటర్ రోజాదేవి

అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్

హైదర్‌నగర్, ఫిబ్రవరి14(ఆంధ్రజ్యోతి): వివేకానందనగర్ డివిజన్ పటేల్‌కుంట పార్కులో జరిగే అభివృద్ధి పనులు, వెంకటేశ్వరనగర్ పీజేఆర్ ఫంక్షన్‌హాల్ దగ్గర సివరేజ్ పనులను హెచ్ఎండీఏ హెచ్ఎండబ్ల్యుఎస్ అధికారులతో కలిసి కార్పొరేటర్ మాధవరం రోజాదేవి పరిశీలించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ, పటేల్‌కుంట పార్కు లో సెప్టిక్ ట్యాంక్ కాంటీన్‌షెడ్ వాకింగ్ ట్రాక్ పనులను పూర్తిచేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎండీఏ డీఈ రామారావు, హెచ్ఎండబ్ల్యుఎస్ మేనేజర్ ప్రియాంక, స్థానికులు పడిగేశ్వరరావు, చెన్నారరావు, పర్వాతాల సతీష్‌కుమార్, మూకయ్య పాల్గొన్నారు.


సీసీరోడ్డు పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్

సీసీరోడ్డు పనులను పరిశీలించిన ఉప్పలపాటి

మియాపూర్,ఫిబ్రవరి14(ఆంధ్రజ్యోతి): మియాపూర్ గ్రామంలో జరుగుతున్న సీసీరోడ్డు పనులను గురువారం అర్ధరాత్రి కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అధికారులతో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నాణ్యత ప్రమాణలతో రోడ్డు పనులు పూర్తి చేయాలన్నారు. మియాపూర్ డివిజన్‌లో మౌలిక వసతులకు పెద్ద పీత వేస్తున్నామని, వారికి అందుబాటులో ఉంటూ సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తామన్నారు.

పట్టపగలే 'వెలుగులు'..!

గచ్చిబౌలి,ఫిబ్రవరి14(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని ఆదర్శనగర్‌లో పట్టపగలే విద్యుత్ దీపాలు వెలుగుతున్నాయి. గత కొంతకాలంగా జీహెచ్ఎంసీ విద్యుత్ విభాగం అధికారులు వీధి దీపాలు వేసి వాటిని ఆపడానికి సిబ్బందిని సైతం ఏర్పాటు చేశారు. శుక్రవారం మధ్యాహ్నం ఆదర్శనగర్‌లో వెలుగుతున్న దృశ్యంపై స్థానికులను అడుగగా ఇక్కడ ఇది మామూలేనని నిత్యం వెలుగుతుంటాయని స్థానికులు తెలిపారు.


ఆదర్శనగర్‌లో వెలుగుతున్న విద్యుత్ దీపాలు


విద్యార్థులకు పరీక్ష కిట్‌లు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

విద్యార్థులకు పరీక్షల కిట్‌లు పంపిణీ

హైదర్‌నగర్, ఫిబ్రవరి14 (ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ క్యాంపస్‌లో శుక్రవారం విద్యార్థులకు పరీక్ష కిట్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమానికి కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు హాజరై విద్యార్థులు కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణతో చదివితే లక్ష్యాన్ని చేరుకోవచ్చన్నారు. సమయం వృథా చేసుకోకుండా పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు.

శభాష్.. పోలీస్

- గచ్చిబౌలి కాల్పుల ఘటనలో సాహసం చేసిన సిబ్బందిని అభినందించిన సీపీ

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 14 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి కాల్పుల ఘటనలో సాహసం చేసిన పోలీసు సిబ్బందిని సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి ప్రత్యేకంగా అభినందించారు. శుక్రవారం గచ్చిబౌలిలోని పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో పోలీసు సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఫిబ్రవరి 1న కరుడుగట్టిన నేరస్థుడు బత్తుల ప్రభాకర్‌ను పట్టుకునేందుకు చేపట్టిన ఆపరేషన్‌లో పోలీసు బృందంపై గచ్చిబౌలిలోని ఒక పబ్‌లో కాల్పులు జరిపాడు. ఎంతో ధైర్యం చేసి ప్రాణాలను లెక్కచేయకుండా సంఘటనా స్థలంలోనే నేరస్థుని పట్టుకున్నారు. ఈ సంఘటనలో హెడ్ కానిస్టేబుల్ వెంకట్ రెడ్డి ఎడమ పాదానికి గాయం కావడంతో వెంటనే గచ్చిబౌలిలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అనంతరం కోలుకున్న హెడ్ కానిస్టేబుల్ సీపీని కలిశారు. ఘటన సమయంలో మాదాపూర్ సీసీఎస్‌లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్‌తో పాటు కె.ప్రదీప్ రెడ్డి, పి.వీరాస్వామిలు సాహసోపేతంగా వ్యవహరించినట్లు గుర్తించి, వారిని అభినందించి రివార్డులను అందజేశారు. అదేవిధంగా క్రైమ్స్ డీసీపీ కె. నరసింహ, సీసీఎస్ ఏసీపీ శశాంక్ రెడ్డి, సీసీఎస్ మాదాపూర్ ఇన్‌స్పెక్టర్ సంజీవ్‌కుమార్‌ల పనితీరును సీపీ ప్రశంసించారు. సైబరాబాద్ పోలీసులు శాంతిభద్రతల పరిరక్షణకు, పౌరుల రక్షణకు కట్టుబడి ఉన్నారని గుర్తు చేశారు.


హెడ్ కానిస్టేబుల్ వెంకట్ రెడ్డిని అభినందిస్తున్న సైబరాబాద్ సీపీ అవినాశ్ మహంతి

కూకట్‌పల్లి ఎస్‌హెచ్‌కు సత్కారం



కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వోగా బాధ్యతలు చేపట్టిన రాజేష్‌ను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ యూత్ మాజీ అధక్షుడు కలికోట శంకర్ ఆధ్వర్యంలో కలిసి శాలువాతో సత్కరించి, మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కృష్ణ రాజ్‌పుత్, శ్రవణ్, ప్రకాష్ ముందిరాజ్, స్వరూప గౌడ్, బండి సుధా, ఎండీ అక్బర్, శ్రీకాంత్ ముదిరాజ్, పండు ముదిరాజ్, ఎండీ జాంగీర్, సుల్తాన్, అంజి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

- కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 14(ఆంధ్రజ్యోతి)


జేఎన్‌టీయూలో విద్యార్థులతో 'క్లీనింగ్ క్యాంపస్ డ్రైవ్'లో పాల్గొన్న ఇన్‌చార్జ్ వీసీ బాలకిష్టారెడ్డి

క్లీన్ క్యాంపస్.. బ్రైట్ స్టూడెంట్స్

- జేఎన్‌టీయూలో 4వ విడత క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఇన్‌చార్జ్ వీసీ
- కష్టం విలువ తెలుసుకోవాలని విద్యార్థులకు బాలకిష్టారెడ్డి పిలుపు

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 14(ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూలో బ్రైట్ స్టూడెంట్స్.. క్లీన్ క్యాంపస్ కోసం విద్యార్థులు నడుం బిగించారు. విశ్వవిద్యాలయంలో ఆరోగ్యకర వాతావరణాన్ని కల్పించేందుకని శుక్రవారం పరిశుభ్రతా కార్యక్రమాన్ని చేపట్టారు. ఇంజనీరింగ్ కాలేజీలోని సివిల్, కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, మెకానికల్, మెటలర్జికల్, కెమికల్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, బయోటెక్నాలజీ తదితర విభాగాలతో పాటు సైన్స్‌బ్లాక్, స్పోర్ట్స్ కాంప్లెక్స్, క్లాస్‌రూమ్ కాంప్లెక్స్‌లలో ఆయా విభాగాధిపతుల పర్యవేక్షణలో విద్యార్థులు వారి ప్రాంగణాలను శుభ్రపరచుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఇన్‌చార్జి వైస్‌చాన్స్‌లర్ బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ.. విశ్వవిద్యాలయాన్ని పరిశుభ్రంగా ఉంచడం, విద్యార్థులకు కష్టం విలువ తెలియజేయడమే క్లీన్ క్యాంపస్ డ్రైవ్ ప్రధాన లక్ష్యమని అన్నారు. పలువురు ఇంజనీరింగ్ విద్యార్థులు స్పందిస్తూ.. స్వయంగా వైస్‌చాన్స్‌లర్ తమతో పాటు ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని, క్రమశిక్షణతో పాటు బాధ్యతను కూడా గుర్తు చేసిందన్నారు. విద్యార్థులు చూపుతున్న నిబద్ధతపై ఇన్‌చార్జి వీసీ ప్రశంసించారు. డ్రైవ్‌లో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందజేయనున్నట్లు ప్రిన్సిపాల్ నర్సింహారెడ్డి ప్రకటించారు. కార్యక్రమంలో రెక్టార్ విజయకుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు, పలువురు డైరెక్టర్లు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

న్యాయమూర్తిపై దాడికి నిరసన

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 14(ఆంధ్రజ్యోతి): రంగారెడ్డి జిల్లా కోర్టుహాల్‌లో న్యాయమూర్తిపై గురువారం జరిగిన దాడిని కూకట్‌పల్లి బార్ అసోసియేషన్ తీవ్రంగా ఖండించింది. శుక్రవారం విధులను బహిష్కరించి కోర్టు ముందు నిరసనకు దిగారు. ఇలాంటివి పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాండ్ర రమేష్‌కుమార్ గౌడ్, ఉపాధ్యక్షులు నటరాజ్, యాదయ్య, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.


కూకట్‌పల్లి కోర్టు ఎదుట నిరసన తెలుపుతున్న న్యాయవాదులు



గుర్రపుడెక్క తొలగింపు పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

ఎల్లచెరువులో గుర్రపుడెక్క తొలగింపు

హైదనగర్, ఫిబ్రవరి14(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మచెరువు సుందరీకరణ పనుల్లో భాగంగా జరుగుతున్న గుర్రపుడెక్క తొలగింపు పనులను కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్లమ్మచెరువు సుందీరకరణ, సంరక్షణ, అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. గుర్రపుడెక్క తొలగింపు పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. దీని ద్వారా దోమల బెడద తగ్గుతుందన్నారు. చెరువును అభివృద్ధి చేసి స్థానికులకు ఆహ్లాదకర వాతావరణం అందిస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు రామకృష్ణగౌడ్, పాండుగౌడ్,పోశెట్టిగౌడ్, మురళీ, ఎంటమాలజీ సూపర్‌వైజర్ నరసింహులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగొద్దు

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 14(ఆంధ్రజ్యోతి): వేసవిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా పకడ్బందీగా పనులు చేపట్టాలని టీజీఎస్‌పీడీసీఎల్ రంగారెడ్డి జోన్ చీఫ్ ఇంజనీర్ పాండియా నాయక్ అన్నారు. ఈ మేరకు కొండాపూర్ డివిజన్ వసంతనగర్ సెక్షన్ పరిధిలో సమ్మర్ యాక్షన్ కోసం జరుగుతున్న పనులను శుక్రవారం ఏఈ వాణితో కలిసి ఆయన క్షేత్రస్థాయిలో పర్యటించారు. వసంతనగర్, గోకుల్ ప్లాట్స్, జేఎన్‌టీయూ సబ్ స్టేషన్ సందర్శించి అక్కడ జరుగుతున్న పనుల్లో నాణ్యతతో పాటు వేగం పెంచాలన్నారు. లోడ్ ఎక్కువగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లను గుర్తించి బైఫరికేషన్‌కు చర్యలు చేపట్టాలన్నారు. కేబుల్ వంటి పనులు కూడా మార్చి ఆరంభం నాటికి పూర్తి చేయాలన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం


లబ్ధిదారులకు ఎల్ఓసీ పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్

పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి 14(ఆంధ్రజ్యోతి): పేదల ఆరోగ్య నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో మేలు జరుగుతోందని ఎమ్మెల్యే కేపీవివేకానంద్ అన్నారు. జీడిమెట్ల డివిజన్ పేట్‌బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సూరారంకాలనీకి చెందిన ఎల్.నాగలక్ష్మి, ఎండీ.ఫజల్ ఇటీవల అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ సమస్యను ఎమ్మెల్యేకి స్థానికులు వివరించారు. సీఎం సహాయనిధి పథకం ద్వారా మంజూరైన రూ.2.5 లక్షల ఎల్ఓసీ పత్రాలను సంబంధిత కుటుంబాలకు ఎమ్మెల్యే శుక్రవారం అందజేశారు. ఈపథకం ద్వారా నియోజకవర్గంలోని ఎందరో నిరుపేద ప్రజల ప్రాణాలు నిలబడ్డాయని ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కె.జగన్, మాజీ కార్పొరేటర్ జి.సురేష్‌రెడ్డి, శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయ మాజీ చైర్మెన్ వేణుయాదవ్, డివిజన్ అధ్యక్షుడు అశోక్ నాయకులు పాల్గొన్నారు.

మరో కార్యక్రమంలో...

కాలనీల సంక్షేమ సంఘం సభ్యులు అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. పేట్‌బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయనను గార్డెన్ బస్తీ, సంజయ్‌పురి కాలనీల నూతనంగా ఎన్నికైన సంక్షేమ సంఘం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలను వివరించారు. వారిని ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో గార్డెన్ బస్తీ అధ్యక్షుడు వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి రాజేష్, ఉపాధ్యక్షుడు అనిల్‌కుమార్, కె.శారద, కార్యనిర్వాహక అధ్యక్షురాలు సీహెచ్.దివ్య, కోశాధికారి సురేష్, సంజయ్‌పురి కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు అరుణ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సౌకత్ పాషా, సభ్యులు రాములు, అనిల్, అరవింద్, ప్రదీప్, సురేష్ పాల్గొన్నారు.

కెమికల్ గోదాంల పరిశీలన

- కెమికల్ గోదాంల నిర్వాహకులపై కేసులు నమోదు చేస్తాం: పీసీబీ ఈఈ రాజేందర్


ఓ కెమికల్ గోదాం (ఫైల్)

జీడిమెట్ల, ఫిబ్రవరి 14(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ సర్కిల్ జీడిమెట్ల ఫాక్స్‌సాగర్‌లో అక్రమంగా నడుస్తున్న కెమికల్ గోదాంలపై కాలుష్య నియంత్రణా బోర్డు అధికారులు చర్యలకు సిద్ధమయ్యారు. 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన డంపింగ్‌యార్డుగా ఫాక్స్‌సాగర్ అనే కథనంతో కదిలిన పీసీబీ ఈఈ బి.రాజేందర్ తమ సిబ్బందితో శుక్రవారం ఫాక్స్‌సాగర్‌లో పర్యటించారు. అక్కడ ఉన్న కెమికల్ గోదాంలను పరిశీలించారు. తక్షణమే కెమికల్ గోదాంలను మూసి వేయాలని ఆదేశాలు జారీ చేశారు. అక్రమంగా గోదాంలో నిల్వచేసిన కెమికల్ డ్రమ్ములను వేస్ట్ మేనేజ్ మెంట్‌కు తరలిస్తామని తెలిపారు.గోదాం నిర్వాహకులపై కేసులు నమోదు చేస్తామని పేర్కొన్నారు. అదేవిధంగా కెమికల్ డ్రమ్ములపై ఉన్న లేబుల్స్ ఆధారంగా సబంధిత కంపెనీలకు నోటీసులు జారీ చేస్తామని, కంపెనీలపై కూడా చర్యలు తీసుకుంటామన్నారు. కెమికల్ శాంపిల్స్ సేకరించారు. పీసీబీ అధికారులు రావడంతో గోదాంల నిర్వాహకులు అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఫాక్స్‌సాగర్ నడిబొడ్డున సెక్యూరిటీ బాక్సును కూడా కబ్జాచేసి నిర్వహిస్తున్న గోదాం నిర్వాహకులను ప్రశ్నించారు. ఫాక్స్‌సాగర్ లేక్ ప్రొటెక్షన్ సిబ్బంది సహకారంతోనే ఇక్కడ కెమికల్ గోదాంలు నిరాఘాటంగా కొనసాగుతున్నాయని, ప్రధానంగా సెక్యూరిటీ సిబ్బందిపై కూడా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు విన్నవిస్తామని అధికారులు తెలిపారు. నిఘా ఏర్పాటు చేసి డంపింగ్ జరుగకుండా చర్యలు చేపడతామన్నారు. పీసీబీ టాస్క్‌ఫోర్స్ సిబ్బంది ఫాక్స్‌సాగర్‌పై నిఘా పెడుతోందని, ఎవరైనా అతిక్రమించి కెమికల్ గోదాంలు ఏర్పాటు చేస్తే కేసులు నమోదు చేస్తామన్నారు.

కమ్యూనిటీహాల్ భవనానికి స్థలం కేటాయించాలి


తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు

నిజాంపేట్, ఫిబ్రవరి 14(ఆంధ్రజ్యోతి): నిజాంపేట్ జర్నలిస్టుకాలనీ వాసుల అవసరాల కోసం కమ్యూనిటీహాల్ భవనానికి స్థలం కేటాయించాలని బాచుపల్లి తహసీల్దార్ పూల్‌సింగ్‌కు జర్నలిస్టుకాలనీ అసోసియేషన్ సభ్యులు వినతి పత్రం అందజేశారు. 2007 సంవత్సరంలో నిజాంపేట్ ప్రభుత్వ సర్వేనెంబర్ 334లో అప్పటి ప్రభుత్వం లేఅవుట్ వేసి విలేకరులకు స్థలాన్ని కేటాయించారు. సామాజిక అవసరాల కోసం స్థలం కేటాయించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని, పక్కన ఉన్న ఖాళీ స్థలాన్ని కేటాయించాలని కోరారు. ఈమేరకు స్పందించిన తహసీల్దార్ ఈవిషయం కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మారుతీ సాగర్, తన్నీరు శ్రీనివాస్, దేవేందర్‌గుప్త, గోవిందరావు, జీతయ్య, కృష్ణారావు, రమేష్, శ్రీనివాస్‌రావు, లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఐదుగురు గంజాయి స్మగ్లర్ల అరెస్ట్

- రెండు వేర్వేరు చోట్ల ఎక్సైజ్ పోలీసుల దాడులు
- 2.33 కిలోలు స్వాధీనం




శేరిలింగంపల్లి ప్రాంతంలో పట్టుబడ్డ ముగ్గురు గంజాయి స్మగ్లర్లు, స్వాధీనం చేసుకున్న గంజాయి

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 14 (ఆంధ్రజ్యోతి): నగరంలో అక్రమంగా గంజాయి విక్రయిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు ఎక్సైజ్ ఎస్‌టీఎఫ్ పోలీసులు నగరంలోని పలుచోట్ల ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈదాడుల్లో ఐదుగురు స్మగ్లర్లను అరెస్ట్ చేశారు. వారి నుంచి 2.33 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఎక్సైజ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శేరిలింగంపల్లి ఎక్సైజ్ పోలీ స్ స్టేషన్ పరిధిలోని నల్లగండ్ల ప్రాంతంలో గంజాయి విక్రయిస్తున్నారనే సమాచారం మేరకు ఎక్సైజ్ ఎస్‌టీఎఫ్ టీమ్ ఎస్సై బాలరాజు తన బృందంతో రంగంలోకి దిగారు. ఈ దాడిలో హన్మకొండకు చెందిన రాజేష్, మధ్యప్రదేశ్‌కు చెందిన రామరాజు జైస్వాల్, మనోజ్ కుమార్‌లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 1.230 గ్రాముల గంజాయి, స్కూటీ, నాలుగు సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నారు. విచారణ నిమిత్తం నిందితులను శేరిలింగంపల్లి ఎక్సైజ్ పోలీసులకు అప్పగించారు. ఎస్సై బాలరాజు బృందంలో కౌశిక్, సాయికిరణ్, శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు.

- మరో కేసులో బాచుపల్లి ప్రాంతంలో గంజాయి విక్రయాలు జరుగుతున్నాయనే సమాచారంతో ఎస్‌టీఎఫ్ టీమ్ లీడర్ అంజిరెడ్డి టీమ్ రంగంలోకి దిగి ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారించగా బాచుపల్లికి చెందిన ఎండ్లపల్లి సందీప్, రాజమండ్రికి చెందిన రామిరెడ్డిగా తేలింది. వారి వద్ద నుంచి 1.1 కేజీ గంజాయి, బైక్, రెండు సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నారు. వీరంతా ముఠాలుగా ఏర్పడి తక్కువ మోతాదులో ఇతర ప్రాంతాల నుంచి గంజాయిని తెప్పించి, చిన్న చిన్న ప్యాకెట్లుగా మార్చి అవసరమైన వారికి విక్రయిస్తున్నట్లు తేలింది. నిందితులను కత్బుల్లాపూర్ ఎక్సైజ్ పోలీసులకు అప్పగించారు.

అనాథాశ్రమంలో నిత్యావసరాల పంపిణీ

కూకట్‌పల్లి, ఫిబ్రవరి 14(ఆంధ్రజ్యోతి): మానవసేవయే మాధవ సేవ అని కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన కంటెస్టెడ్ ఎమ్మెల్యే మమ్మారెడ్డి ప్రేమ్‌కుమార్ అన్నారు. మూసాపేట డివిజన్ పరిధిలోని మోతీనగర్‌లో శుక్రవారం జనసేన పార్టీ నాయకుడు దుట్టా రవీంద్రనాథ్ ఠాగూర్ ఆధ్వర్యంలో అనాథ ఆశ్రమంలో నిత్యావసర వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పేదలకు సేవ చేయడంలో ఎంతో ఆనందం ఉంటుందని, ట్రస్ట్ ద్వారా ఎంతో మందికి సాయం చేస్తున్న సభ్యులను ఆయన అభినందించారు. సంపాదించిన దాంట్లో కొంత నిరుపేదలకు సాయం చేయాలన్నారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు నాంగేంద్రబాబు, శంకర్, మహేశ్, ప్రసాద్, శ్రీనివాస్, శ్రీలత, శేషుకుమారి, వాసవి, శిరీష పాల్గొన్నారు.

విద్యుత్ ఉండని ప్రాంతాలు

షాపూర్‌నగర్, ఫిబ్రవరి 14(ఆంధ్రజ్యోతి): షాపూర్‌నగర్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని సూరారం, రాజీవ్‌గాంధీనగర్ 11కేవీ ఫీడర్ మరమ్మతుల కారణంగా రాజీవ్‌గాంధీనగర్ ఏరియాలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ ఈఎస్ఆర్ క్రిష్ణ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

వ్యక్తి అదృశ్యం


మోహన్

పేట్‌బషీరాబాద్: మతిస్థిమితం లేని వ్యక్తి ఇంటి నుంచి బయటకు వెళ్లి రాలేదు. పేట్‌బషీరాబాద్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దత్తాత్రేయ నగర్‌కు చెందిన జొన్నాడ మోహన్(26) కొంత కాలంగా మతిస్థిమితం లేకపోవడంతో ఇంట్లోనే ఉంటున్నాడు. ఈనెల 8న సాయంత్రం బయటకు వెళ్లి రాలేదు. అన్నిచోట్ల వెతికినా ఫలితం లేకపోవడంతో కుటుంబ సభ్యులు పేట్‌బషీరాబాద్ పోలీసులకు శుక్రవారం ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పుల్వామా వీరసైనికుల త్యాగం మరువలేనిది


వీరసైనికులకు నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

నిజాంపేట్, ఫిబ్రవరి 14(ఆంధ్రజ్యోతి): 2019 ఫిబ్రవరి 14 భారతదేశం చరిత్రలోనే చీకటి రోజని నిజాంపేట్ బీజేపీ అధ్యక్షుడు బిక్షపతియాదవ్ అన్నారు. జమ్మూకాశ్మీర్‌లోని పుల్వామా దాడిలో మరణించిన వీరసైనికులకు నిజాంపేట్‌లో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత సైనికులు ప్రయాణిస్తున్న రెండు వాహనాలపై పాకిస్తాన్‌కు చెందిన ఉగ్రవాదులు ఆత్మాహుతి దాడి చేసి 40 మంది సైనికులను పొట్టన పెట్టుకున్నారన్నారు. సైనికులు త్యాగాలను ప్రజలు ఎప్పటికీ మరచిపోరన్నారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్‌రాజు, దాసి నాగరాజు, సచిన్, వెంకటేష్, రాజేష్, సిద్ధూ, ప్రసాద్, కిరణ్, జలపతిగౌడ్, కరుణాకర్ పాల్గొన్నారు.

తుప్పుపడుతున్న వాహనాలు


ప్రభుత్వ స్థలంలో పార్కింగ్ చేసిన పట్టుబడిన వాహనాలు

పేట్‌బషీరాబాద్, ఫిబ్రవరి 14(ఆంధ్రజ్యోతి): వివిధ నేరాలతో పట్టుబడిన వాహనాలు ఎండకు ఎండి వానకు తడుస్తూ తుప్పుబట్టిపోతున్నాయి. పేట్‌బషీరాబాద్ పోలీసులు పట్టుబడిన వాహనాలను సర్వేనెంబర్ 25/1లో పార్కింగ్ చేసి వదిలేశారు. దీంతో వాహనాలు ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ పనికిరాకుండా పోతున్నాయి. వీటిని వేలం వేస్తే కొంత ఆదాయం ప్రభుత్వానికి వస్తుంది కదాని పలువురు అభిప్రాయపడుతున్నారు.

వాటర్ లీకేజీకి మరమ్మతులు చేయాలి



గాజులరామారం డివిజన్ హెచ్ఏఎల్ కాలనీ నుంచి ఆదర్శనగర్ వెళ్లే ప్రధాన రహదారిలో సిటీప్లేస్ ఫంక్షన్‌హాల్ ముందు మ్యాన్‌హోల్ లీకేజీతో తాగు నీరు రోడ్డు పొడవున పారుతుంది. వారం రోజులుగా నీరు వృధా అవుతున్న అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా మరామత్తులు చేయాలని కోరుతున్నారు.

- షాపూర్‌నగర్, ఫిబ్రవరి 14(ఆంధ్రజ్యోతి)

వీర జవాన్‌ల త్యాగాలు మరువలేనివి


అమర జవాన్‌ల చిత్ర పటాలకు నివాళులర్పిస్తున్న చంద్రకాంత్

షాపూర్‌నగర్, ఫిబ్రవరి 14(ఆంధ్రజ్యోతి): దేశ సైనికుల త్యాగాలు మరువలేనివని యూఎస్‌ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా అధ్యక్షుడు చంద్రకాంత్ అన్నారు. పుల్వామా ఉగ్రదాడిలో చనిపోయిన వీర జవాన్‌లను స్మరిస్తూ శుక్రవారం షాపూర్‌నగర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2019 ఫిబ్రవరి 19న జరిగిన పుల్వామా ఉగ్రదాడి దేశవ్యాప్తంగా అందరినీ కలిసివేసిందన్నారు. వీర జవాన్ల స్మారకార్థం ఫిబ్రవరి 14న జాతీయ సెలవు దినంగా కేంద్రం ప్రకటించాలని, అమురులైన 40 మంది వీర జవాన్ల కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో ఆదుకొని వాళ్ళ కుటుంబాలకు అండగా నిలవాలన్నారు. ప్రతిఒక్కరూ మరణించిన వీర జవానులను ఆదర్శంగా తీసుకొని తమవంతు పాత్ర పోషించాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో యూఎస్‌ఎఫ్ఐ మండల నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం


తండా వాసులకు అవగాహన కల్పిస్తున్న డాక్టర్ల బృందం

దుండిగల్, ఫిబ్రవరి 14(ఆంధ్రజ్యోతి): దుండిగల్ మున్సిపాలిటీ 27వార్డు తాండాలో గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్, ఏఐజీ ఆసుపత్రి వారి సహకారంతో మహిళలకు ఉచిత రొమ్ముక్యాన్సర్ శిభిరం శుక్రవారం నిర్వహించారు. ఈకార్యక్రమానికి మాజీ కౌన్సిలర్ శంకర్‌నాయక్, డాక్టర్ ప్రజ్ఞ చిగురుపాటి బృందం పాల్గొని మహిళలకు ఉచిత పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచిత మందుల పంపిణీ చేశారు.మేడ్చల్ జిల్లాలోని ప్రతి గ్రామం, వార్డులలో తమ కంపెనీ ఆధ్వర్యంలో ఈశిభిరాలు నిర్వహిస్తామని తెలిపారు.

అనుమతులు రెసిడెన్షియల్.. నిర్మాణాలు కమర్షియల్

- జోరుగా అక్రమ నిర్మాణాలు
- పట్టించుకోని అధికారులు


సూరారం సిద్ధివినాయక నగర్‌లో నిర్మిస్తున్న బహుళ అంతస్తుల భవనాలు


గాజులరామారం మహదేవ్‌పురంలో అక్రమ నిర్మాణం

షాపూర్‌నగర్, ఫిబ్రవరి 14(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్, గాజులరామారం జంటసర్కిళ్ల పరిధిలో అక్రమ నిర్మాణాలు జోరుగా కొనసాగుతున్నాయి. వీటిని ఆసరాగా తీసుకొని సర్కిల్ అధికారులకు కాసుల పంట పండుతోంది. స్థానికులు అధికారులకు ఫిర్యాదులు చేసినప్పుడు నామ మాత్రంగా సీజ్ చేస్తున్నారు. కొన్నిరోజుల తర్వాత యధాస్థితిలో బిల్డింగ్‌ల నిర్మాణాలు చేపడుతున్నారు. ఇది అంతా తెలిసిన అధికారులు కేవలం ముడుపులకే పరిమితం అవుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. జంట సర్కిళ్ళ పరిధిలోని కాలనీలు, బస్తీల్లో ఇష్టారాజ్యంగా నిర్మాణాలు కొనసాగుతున్నాయి. టౌన్‌ప్లానింగ్ అధికరులకు గాజులరామారం సర్కిల్ బంగారు బాతులా మారిందన్న ఆరోపణలు నెలకొన్నాయి. అనుమతులు రెసిడెన్షియల్ నిర్మాణానికి తీసుకొని తర్వాత నిర్మాణం చేపట్టేటప్పుడు కమర్షియల్‌గా చేపట్టడంతో ప్రభుత్వ ఆదాయానికి పెద్దమొత్తంలో గండిపడుతోంది. ఇవన్నీ తెలిసిన అధికారులు ఎక్కువ శ్రద్ధచూపుతున్నారు. ఇబ్బడి ముబ్బడిగా వెలుస్తున్న నిర్మాణాలను అరికట్టడంలో అధికారుల విఫలం అవుతున్నారు. అక్రమ నిర్మాణాలకు ఊతమిస్తున్నారు.

ఎక్కడ చూసినా అక్రమ నిర్మాణాలే..

గాజులరామారం సర్కిల్ పరిధిలోని ఎక్కడ చూసినా అనుమతులు లేని బహుళ అంతస్తుల భవనాలు, సెల్లార్లు, కమర్షియల్ భవనాలు, మరోవైపు అక్రమషెడ్‌లు నిర్మాణాలే దర్శనం ఇస్తున్నాయి. ఎవరైనా ఇదేమని ప్రశ్నించినా ఒక్క అధికారి పట్టించుకున్న దాఖలాలు లేవన్న విమర్శలు నెలకొన్నాయి. పత్రికల్లో, మీడియాలో వచ్చినప్పుడే అధికారులు తూతూమంత్రంగా అక్రమార్కులపై చర్యలు చేపట్టినట్లే చేసి తరువాత దాని జోలికి వెళ్ళక పోవడంలో అంతరాయం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. అధికారులను నిలదీస్తే చర్యలు తీసుకొంటాం, కూల్చివేతలు చేపడతాం అంటూ తప్పించుకోవడం జరుగుతోంది. బిల్డర్‌లు, అక్రమార్కులతో గుట్టుచప్పుడు కాకుండా చేతులు మారుతున్నాయని, ఎవరెక్కడ పోతే మనకెందుకని, మన జేబులు నిండాయా లేదా అనేవిధంగా అధికారులు, టౌన్‌ప్లానింగ్ అధికారుల తీరు మారేవరకు నిర్మాణదారులు తీరు మారదని సర్వత్రా ఆరోపణలు నెలకొన్నాయి.

సూరారం, షాపూర్‌నగర్‌లో..

గాజులరామారం, సూరారం, బాలాజీ లేఅవుట్, సంజయ్‌గాంధీనగర్, షాపూర్‌నగర్, హెచ్ఏఎల్‌కాలనీ, కళావతినగర్, రాజీవ్‌గాంధీనగర్, శివాలయనగర్ తదితర ప్రాంతాల్లో జోరుగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి. ఇదంతా అధికారుల కనుసన్నల్లోనే జరుగుతున్నా తమకేమి తెలియనట్టు వ్యవహరించడం పరిపాటిగా మారింది. ఎవరైనా వారి దృష్టికి తీసుకెళ్లినా తెలియనట్టే వ్యవహరించడం జరుగుతోంది. నెలనెల తమకు వచ్చే జీతాలకన్నా రెండింతలు అక్రమ కట్టడాలు, పర్మిషన్లు, సెటిల్ మెంట్లపైనే సంపాదిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. అక్రమ నిర్మాణం అంటేనే వారి జేబులు నిండుతాయనే భావన అధికారుల్లో నెలకొందని, వీరిలో మార్పు రానంతవరకు అక్రమార్కుల హవాకు తిరుగే ఉండదనేది సత్యం. అనుమతులు లేని అదనపు అంతస్తుల భవనాలు కోకొల్లలుగా మారుతున్నాయి. కంచే చేనుమేసిన చందంగా టౌన్‌ప్లానింగ్ అధికారులే అక్రమార్కులకు ఊతమిస్తూ ప్రోత్సహిస్తున్నారని పలువురు బహిరంగంగానే అంటున్నారు. కొన్ని భవనాలకు అనుమతులు ఉన్నప్పటికీ సెట్‌బ్యాక్‌లు ఉండవు. అనుమతి లేని సెల్లార్ల వలన ఎటు చూసినా జీహెచ్ఎంసీ అధికారులకు దక్కే డబ్బు. ఇటీవల కొన్ని నిర్మాణాలు సీజ్ చేసినా కొన్నిరోజులకు తిరిగి మళ్ళీ నిర్మాణాలు కొనసాగిస్తున్నారు. ఈ విషయం అధికారుల దృష్టికి తీసుకెళ్లగా.. చూస్తాం, చర్యలు తీసుకొంటాం అంటున్నారే తప్ప నిర్మాణాలు పూర్తయినా పట్టించుకోపోవడంలో అంతరార్థం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు.

ఇప్పటికైనా అధికారులు అక్రమ నిర్మాణదారులకు అండగా ఉంటూ న్యాయం చేసేల నిస్వార్థంగా పని చేయాల్సిన అవసరం ఉందని పలువురు సూచిస్తున్నారు.

చర్యలు తీసుకుంటాం

అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడితే ఎటువంటి వారిపైనైనా చర్యలు తీసుకొంటాం. గుర్తించిన నిర్మాణాలను సీజ్ చేయడం, కూల్చివేతలు చేపట్టడం జరుగుతోంది. అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

- మల్లారెడ్డి, గాజులరామారం సర్కిల్ డీసీ

కాలనీ అభివృద్ధికి కృషి


కొలన్ శ్రీనివాస్‌రెడ్డిని కలిసిన ఎన్టీఆర్‌నగర్ నూతన కమిటీ సభ్యులు

నిజాంపేట్, ఫిబ్రవరి 14(ఆంధ్రజ్యోతి): నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్టీఆర్ నగర్ సంక్షేమ సంఘం సభ్యులు గురువారం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈసందర్భంగా నిజాంపేట్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్‌రెడ్డిని ఆయన కార్యాలయంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన మాట్లాడుతూ.. కాలనీ అభివృద్ధికి నూతన కమిటీ సభ్యులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఏనుగుల శ్రీకాంత్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, శ్రీహర్ష, సుధాకర్, ఉదయ్‌కుమార్, మోహన్ పాల్గొన్నారు.

న్యాయమూర్తిపై దాడికి నిరసన


కూకట్‌పల్లి కోర్టు ఎదుట నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 14(ఆంధ్రజ్యోతి): రంగారెడ్డి జిల్లా కోర్టుహాల్‌లో న్యాయమూర్తిపై గురువారం జరిగిన దాడిని కూకట్‌పల్లి బార్ అసోసియేషన్ తీవ్రంగా ఖండించింది. శుక్రవారం విధులను బహిష్కరించి కోర్టు ముందు నిరసనకు దిగారు. ఇలాంటివి పునరావృత్తం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాండ్ర రమేష్‌కుమార్ గౌడ్, ఉపాధ్యక్షులు నటరాజ్, యాదయ్య, ఖలీల్ పాషా, సదాలక్ష్మి, ప్రవీణ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జాకీర్ హుస్సేన్, అఖిలేష్, కేసాని సురేష్ బాబు, శేఖర్ బాబు, హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.